మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 29 అక్టోబరు 2024 పేజీలు 8

- గద్వాల మినహా అన్ని జిల్లాలోనూ ఏర్పాటు
- కొడంగల్‌కు కాడా ప్రత్యేకం
- ఇప్పటికే అందిన జీఓలు
- చైర్మన్ పదవుల కోసం ఎమ్మెల్యేల వెంట ఆశావహులు

# ఆదాయ వనరులుగా అథారిటీలు




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** పెరుగు తున్న జనాభను దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా జిల్లా కేంద్రాల్లో, పట్టణ కేంద్రాల్లో ఇళ్ళ నిర్మాణం, అపార్ట్‌మెంట్ల అనుమతి, సాంకేతిక అనుమ తులు ఇక్కడి నుండే ఇవ్వడం ద్వారా ఆయా మున్సిపాల్టీల ఆదాయం పెరగడంతో పాటు ప్రభుత్వానికి అథారిటీల ద్వారా మరింత ఆదాయం సమకూరే అవకాశం ఏర్పాడింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క గద్వాల మినహా మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలుగా ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లో కాడా ఏర్పాటు ప్రత్యేకం. కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుటా మొట్టమొదటి సారిగా సిఎం స్వయంగా ప్రకటించడంతో కాడా ఏర్పాట్లుపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పట్టణాలు, నగరాల్లో అపార్ట్‌మెంట్ల నిర్మాణం తదితర అంశాలలో హైద్రాబాద్‌కు వెళ్ళకుండా స్థానికంగానే అథారిటీ ఏర్పాట్లు చేస్తే ఇటు ప్రజలకు మరో ప్రక్క ప్రభుత్వానికి ప్రయోజనం ఉంటుందని భావించి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని చోట్ల ఏర్పాడ్డాయి. ఈ మేరకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు జిఓలను జారి చేసింది. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని నెలకొల్పారు. దేవరకద్ర, జడ్చర్ల, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలను కలిపి ముడాగా ఏర్పాటు చేశారు. అప్పట్లో చైర్మన్‌కి లక్ష రూపాయాలు జీతం ఉండగా ఇప్పుడు దానిని రెట్టింపు చేస్తు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా అథారిటీ చైర్మన్ పదవికి యెనలేని డిమాండ్ పెరిగింది. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారీటి చైర్మన్‌గా ఇటీవల కాంగ్రెస్ యువ నాయకుడు లక్ష్మన్ యాదవ్ పదవి బాద్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి ఉన్న సీనియర్లు నామినేటేడ్ పోస్ట్ కోసం ఎమ్మెల్యేల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఏ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను ఆ జిల్లాల నాయకులు పదవుల కోసం ఎమ్మెల్యేల వెంట పడుతున్నారు. దింతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఎమ్మెల్యేలకు నమ్మకంగా ఉన్న కాంగ్రెస్ నాయకులనే గుర్తించి సమీకరణల ద్వారా అథారిటీ చైర్మన్‌లుగా నియమించే అవకాశం ఉంది.

# పారదర్శకంగా సర్వేను నిర్వహించాలి

**- 1721 బ్లాకులు ఏర్పాటు - 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్**

**- జిల్లా కలెక్టర్**



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్,దేవ సహాయం, సంబంధిత శాఖ అధికారులతో కులగణన చేపట్టేందుకు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుల గణన ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే కులగణన ప్రారంభం అవుతుందని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, అధికారులు కుల గణనలో క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు, కుల గణన వేగవంతమయ్యేందుకు సిబ్బందికి సమర్థవంత శిక్షణా తరగతులను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కుల గణనకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలను క్షేత్రస్థాయి పర్యవేక్షకులుగా నియమించాలని అదనపు కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేకు సంబంధించి సిబ్బంది నియామకాన్ని పూర్తిచేయాలని, ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభించే దిశగా అధికారులు సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు, కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్ లను నియమించాలని ఒక్కరికి 150 ఇల్లు కేటాయించాలని, క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా సేకరించే ప్రశ్నావళిని శిక్షణ తరగతుల్లో సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కుల గణన సర్వేకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తతో కులగణన ను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలోని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు బాధ్యతాయుతమైన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కాంటీన్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ పాత నివాస భవన ఆవరణలో రుద్ర సముద్రం ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేకు మహిళా సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ఎంత బ్యాంకు లోన్ తీసుకున్నారని కలెక్టర్ ఆ సంఘం సభ్యులను అడగగా, ఆ సంఘం సభ్యులైన రాజేశ్వరి, శశికళ, మహదేవమ్మ లు తమ వాటా ధనం కింద రూ.64 వేలు వేసుకుని, బ్యాంకు ద్వారా 4 లక్షల 16 వేలు లోన్ తీసుకుని మొత్తం రూ.6 లక్షల 40 వేల పెట్టుబడితో మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో రెండు మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభం కాలేదని, మనమక్తల్ నియోజకవర్గంలో రెండు క్యాంటీన్లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే నియోజకవర్గంలో మరో రెండు, మూడు మహిళాశక్తి క్యాంటీన్లను ప్రారంభించుకుందామని అన్నారు. బ్యాంకు ద్వారా రుణం తీసుకొని క్యాంటీన్లతో పాటు ఇతర మహిళ శక్తి కార్యక్రమాలను ప్రారంభించి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళా శక్తి క్యాంటీన్‌ను లాభదాయకంగా నడిపించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో ప్రారంభించిన మహిళాశక్తి క్యాంటీన్ తర్వాత నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోనే రెండు క్యాంటీన్లు ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఇదే నియోజకవర్గంలోని ఊట్కూరు, నర్వ మండలాలలోనూ త్వరలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వం తరుపున తక్కువ వడ్డీకే రుణాలు అందించి, మహిళా సాధికారతను పెంచే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్రీడా మైదానం దగ్గరలోనే తహసిల్దార్ పాత నివాస భవన స్థలం ఉన్నందున ఇక్కడ క్యాంటీన్ పెట్టుకోవాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించడం జరిగిందన ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతి సమస్య పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, ఈ ప్రాంతంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే కోరారు. మక్తల్ లో ఇప్పుడు ప్రారంభించిన ఈ మహిళా శక్తి క్యాంటీన్ కు ఎప్పుడైనా తాము వస్తే కుర్చీలు ఖాళీగా లేనంత రద్దీ ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేను మహిళా సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. చివరగా మక్తల్ ఎమ్మెల్యే కొత్త గార్లపల్లి గ్రామస్తులకు స్మశాన వాటిక లేదని, ఎలాగైనా ఆ గ్రామానికి స్మశాన వాటిక స్థలాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ గ్రామ శివార్లలో ఏదైనా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తహసిల్దార్, ఎంపీడీవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రణాళికబద్ధంగా సన్నద్ధం కావాలి

**- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో త్వరలో ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, తహశీల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడానికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 18 విడుదల చేయడం జరిగిందని, సర్వే కొరకు త్వరలో పూర్తిస్థాయి విధి విధానాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్క ఇల్లు, కుటుంబం వదలకుండా అన్ని కుటుంబాలు, ఇళ్ళు సర్వేలో నమోదు అయ్యే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. 2011 సర్వే ప్రకారం ఉన్న ఎన్యుమరేషన్ బ్లాక్ లను గుర్తించి వాటి ప్రకారం మున్సిపాలిటీ, గ్రామస్థాయిలో ఎన్యుమరెటర్ లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు, వి.ఏ.ఒలులను ఎన్యుమరెటర్లుగా ఎంపిక చేయాలని సూచించారు. మండల, జిల్లా స్థాయి కార్యాలయాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ లు, సీనియర్ అసిస్టెంట్, ఎంపీడీఓ, ఎంపీలు తదితర సిబ్బందిని సూపర్వైజర్ లుగా ఎంపిక చేయడం జరుగుతుంది. మండల నోడల్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులను ఎంపిక చేసి సమగ్ర ప్రణాళికతో సర్వేకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వే పై మాస్టర్ ట్రైనర్ లు త్వరలో మండల, గ్రామ స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీలతో పాటు 228 రెవెన్యూ గ్రామాలు అందులో 262 గ్రామ పంచాయతీల్లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. 2011 తర్వాత కొత్తగా ఏర్పడిన ఆవాస ప్రాంతాలు, ఇళ్లను గుర్తించి ఎన్యుమరెటర్ బ్లాకులు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 అక్టోబరు 2024

## వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఎఈవో వంశీ



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రాపురంలో రైతులు వేసిన వేరు నాగ పంటలను సోమవారం ఎంఈవో వంశీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో యాజమాన్య పద్దతులపై క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రైతులు కలుపు ముందు పిచికారి చేసే ముందు భూమిని పదునుగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. విత్తనాలు నాటిన 48 గంటల లోపు పెండిమిథాలిన్ మందును ఎకరానికి 700 ఎంఎల్ పిచికారి చేస్తే కలుపును సమర్ధంగా నివారించవచ్చని ఎంఈఓ వంశీ అన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్లు చేయడానికి,ఇల్లు కట్టవకోవడానికి అనుమతులతో మాకు అవసరం లేధు




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం బోయిన్పల్లి గ్రామంలో అంతరాష్ట్ర జాతీయ రహదారి పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా, డి టి సి పి లేఔట్ పర్మిషన్ లేకుండా, గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా, ప్లాట్లు చేసి రిజిస్ట్రేషన్ చేసారు.అక్కడే ఆగకుండా ఇండ్లు నిర్మయిచండాని గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా జీపీ లాండ్ ఇవ్వకుండా, కొన్న ప్లాట్లలో నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. ఇట్టి వెంచర్ పైన అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోని అమాయకులు నష్టపోకుండా,మోసపూరిత రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అడ్డుకట్ట వేయవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు సంకెళ్లు వేసి కోర్టుకు పంపిన ఘనత బిఆర్ఎస్ పార్టీది

### - మండ్ల దేవన్న నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రైతులకు సంకెళ్లు వేసి కోర్టుకు పంపించిన ఘనత బిఆర్ఎస్‌కు దక్కిందని మలిదశ ఉద్యమకారుడుకాంగ్రెస్ పార్టీ మండ్ల దేవన్న నాయుడు ప్రకటనలో విమర్శించారు. వనపర్తి లో రైతు ధర్నా పేరుతో ఇక్కడున్నరైతులను ప్రజలను మభ్య పెట్టడం తప్ప పది సంవత్సరాల లో లక్ష రుణమాఫీ చేయని బిఆర్ ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో రెండు లక్షల రుణమాఫీ చేసింది రైతు ధర్నా చేసి నైతికహక్కు మీకు లేదని, అన్నారు మాజీ మంత్రి చేయాల్సింది రైతు నిరసన సదస్సు కాదు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలాభిషేకాలు చేయాలని అన్నారు. ఖమ్మంలో మిర్చి రైతులకు న్యాయం చేయాల్సిన కేసీఆర్ ఆనాడు వారిని జైలులో పెట్టించారని విమర్శించారు. రుణమాఫీ కాక 2023 బ్యాంకర్లు 20 లక్షల మంది రైతులను డిఫాల్డర్ జాబితాలో చేర్చారనే వాస్తవాలు బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలి. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు అనుభవించే ఎన్నికలలో వడగొట్టి గుణపాఠం చెప్పారు. మీరు చేయాల్సిన నిరసనలు కాదు చేసిన మోసాలకు ప్రజలకు క్షమాపణ సదస్సులు నిర్వహించాలని మండ్ల దేవన్న నాయుడు హితవు పలికారు.

## అపరిస్కృతంగా పడి ఉన్న సమస్యలను పరిష్కరించాలి : సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో అపరిస్కృతంగా పడి ఉన్న సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింతలోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీ ఏర్పాటు జరిగి నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయిన ఇప్పటివరకు పాలకవర్గం పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1, 2,4,6,7 వార్డుల్లో అపరిస్కృతంగా పడి ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, నాయకు లు శ్యాంసుందర్, రవీందర్, లక్ష్మీనారాయణ, సౌలు, ఎర్రన్న పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిస్కరిస్తం : మండల అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సమస్యల పైన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా గ్రామాలలోని మూడు సమస్యల పైన ఫిర్యాదులు వచ్చాయని వచ్చినటువంటి సమస్యల పైన వెంటనే వివరాలు తెలుసుకొని పరిష్కరిస్తామని మండల అధికారులు స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు. తహసిల్దార్. కృష్ణయ్య వివిధ శాఖల అధికారులు తెలియజేశారు. కావున గ్రామాలలో నైనా సరే స్థానిక పట్టణ కేంద్రలో నైనా సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసుకోవచ్చని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్సి పెండింగ్ డిఏలు వెంటనే పరిష్కరించాలి : తపస్




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష లో భాగంగా సోమవారం మహబూబ్నగర్ అర్బన్ మండల్ ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు మరియు పిఆర్సి ని వెంటనే పరిష్కరించాలని, ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. అపరిస్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలి మరియు 317 జీవద్వారా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు వెంటనే తమ తమ సొంత జిల్లాలకు కేటాయించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ ,అర్బన్ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బివి రాఘవులు ,శివప్రసాద్, గంగ ,వీరన్న, చంద్రకాంత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ,రవికుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎంపీపీ భారతమా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రం లోని వెంకటయ్య పల్లి గ్రామానికి చెందిన సివిఆర్ న్యూస్ దినపత్రికలో. పనిచేస్తు న్నటూవంటి. జర్నలిస్టు నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సందర్భంగా వారిని వెంకటయ్య పల్లి గ్రామంలో ఇంటిదగ్గర దేవరకద్ర మాజీ ఎంపీపీ భారతి రెడ్డి. మేదర సంఘం రాష్ట్ర నాయకులు కోన రాజశేఖర్.కలిసి. నరేష్ కు నరేష్ కుటుంబా సభ్యులకు అండగా ఉంటాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు శ్రీనివాసులు. రాజేందర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అనారోగ్యం బారిన పడిన ఓ యువతి కి మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి అండగా నిలిచారు ..పెబ్బేరు మండలం ఈర్లదిన్నె సూగూరు గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ కుమార్తె ప్రియాంక గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉండటంతో ప్రియాంకకు మెరుగైన వైద్యం అందించేందుకు తమకు ఆర్థికపరమైన సహకారం అందించాలని కోరుతూ కుటుంబ సభ్యులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నీ ఆశ్రయించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రియాంక కు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వపరంగా 2 లక్షల 50 వేల రూపాయల విలువగల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి కె బి నాయుడు ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఆర్థిక పరిస్థితి బాగోలేక అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఆర్థికపరమైన సహకారం అందించి తమ వైద్యానికి సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన బికేఎస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట హరిజన్ వాడలో ఉంటున్న కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సందర్భంగా సోమవారం భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి పరామర్శించారు. ప్రస్తుతం పట్టణ పరిసరాల ప్రాంతము పగిడి మారి డంపింగ్ యార్డ్ పక్కన టింగినోల ఆశప్ప భూమి రెండు ఎకరాల పొలము కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఇతర వ్యవసాయ పనులకు కూలిగా పోతు అప్పుల బాధ భరించలేక మూడు రోజుల కింద ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య ఒక కూతురు కొడుకు ఉన్నారు .వ్యవసాయ కూలీలు అధికమవడం వల్ల వ్యవసాయ ఖర్చులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడన్నారు .దాంతో ఆకుటుంబం వీధిన పడింది. ఈ బీద కుటుంబానికి స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు ఆర్థికంగా సాయం చేసే ఆదుకోగలరని బ్ కే ఎస్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా,జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ సభ్యుడుఆశప్ప ,జిల్లా ఉపాధ్యక్షుడు శాసమల బాలప్ప,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

### - పంచాయతీ కార్యదర్శి వీరస్వామి



**లింగాల, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని లింగాల మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి వీరాస్వామి అన్నారు. సోమవారం లింగాలలోని మూడో వార్డు చెంచు స్కీమ్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశీలించి కాలనీవాసులకు తగు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇంటి పరిసరాల తోపాటు ప్రధాన రహదారులను పక్కన మొలిచిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నట్లు తెలిపారు. తడి, పొడి చెత్త సేకరించే గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలన్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతూ త్రాగునీరు కలుషితం కాకుండా చూస్తున్నట్టు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుత్తి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**వెల్దండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నూకం వెంకటయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర, చెర్కూర్, వెల్దండ గ్రామాల్లో చెరువులలో ప్రభుత్వం సబ్సిడిలో అందించిన చేప పిల్లలు గ్రామ నాయకులతో కలిసి వదిలారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు వ్యవసాయ శాఖ మండల అధికారి శోభారాణి ముదిరాజ్ సంఘాలకు చేప పిల్లలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డెరైక్టర్ కాసరపు వెంకటయ్య ముదిరాజ్, మండల అధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్ ,మల్లయ్య ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, వెంకటేష్ , బాలకృష్ణ ముదిరాజ్ , శ్రీను ముదిరాజ్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వి నియోగంపై కలెక్టర్‌కు పిర్యాదు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలం ఆశన్ పల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు గ్రామం లో



2019 నుండి 2024 వరకు పంచాయతీ నిధులు, రాష్ట్ర ఆర్థిక నిధులు, కేంద్ర ఆర్థిక నిధులలో తీర్మానాలు, గ్రామ సభ లో బడ్జెట్ ఆమోదం, ఓచర్స్, బిల్స్ పనులకు సంబంధిచిన ఫైల్స్ లేకుండా నిధులు డ్రా చేయడం జరిగిందనీ గ్రామ పంచాయతీ నిధుల వినియోగం పైన పూర్తి స్థాయి లో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపైన పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం తగు చర్యలు తీసుకొని, గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు సర్దుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నల్లమల్ల పురోహితునికి నంది అవార్డు

**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయం పురోహితుడు పిన్నభట్ల శ్రీ



కుమార్ శర్మకి బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఉత్తమ పురోహితు నంది అవార్డు వచ్చిన సందర్భంగా వారికి శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవాలయ కమిటీ వారు గ్రామ పెద్దలు కలిసి సన్మానము చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు పర్వతాపురం డాక్టర్ నరసింహ డాక్టర్ వెంకటయ్య తిప్పర్తి శ్రీనివాసులు బోడ తిరుపతయ్య సురకారపు శ్రీనివాస్ గౌడ్ గోలి వెంకటయ్య గిర్ని లక్ష్మయ్య నోముల సురేష్ గౌడ్ నోముల శంకర్ గౌడ్ గోలి రాజు గోలి లింగం నిరంజన్ రామస్వామి బోరం సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2న విజయ డైరీ చైర్మన్‌గా దొడ్ల నరసయ్య యాదవ్ ప్రమాణ స్వీకారం

### - సన్మానించిన ఐఎన్‌టియుసి నేతలు

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** విజయ డైరీ చైర్మన్ నియామకమైన దొడ్ల నరసయ్య యాదవ్ నీ



సోమవారం ఐఎన్‌టియుసి నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ అడుగుజాడల్లో నడుస్తూ డాక్టర్ వంశీకృష్ణ గెలుపు కొరకు ఎంతో శ్రమించిన కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు రావడం హర్షనీయ అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి మరియు అమ్రాబాద్ జెడ్పిటిసి అనురాధ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐ ఎన్ టి యు సి అచ్చంపేట నవంబర్ 2న ప్రమాణఅస్వికారం చేయబోతున్న విజయ డైరీ చైర్మన్గా దొడ్ల నరసయ్య యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉప్పునుంతల మండల అధ్యక్షులు రామచంద్రయ్య, అచ్చంపేట తాలూకా ఐ ఎన్ టి సి నాయకులు శ్రీరామ్, తాలూకా సహాయ కార్యదర్శి వెంకటేష్ తాలూకా కోశాధికారి మహేష్, అచ్చంపేట మండలం ఉపాధ్యక్షులు అచ్చంపేట తాలూకా సహాయ కార్యదర్శి రఘు, బల్మూరు మండలం ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, శ్రీకాంత్, మోతిరామ్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## ముడా ద్వారానే గ్రామాలు అభివృద్ధి

**కోయిలకొండ మేజర్ న్యూస్:** ముడా ద్వారానే మండలంలో ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ముడా గురించి అవగాహన లేక మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఆయన తెలియజేశారు. భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి గురించి లేని పోనీ ఆరోపణలు చేయకుండా మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ కుమార్, శేఖర్ ,గౌస్, నాగరాజు, యాదయ్య, సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విటల్ నాయక్ ,సందీప్, యును స్, వెంకట్ రెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు పట్టాలి ఇవ్వకపోతే ధర్నాకు పూనుకుంటాం

### - కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన స్పందించని అధికారులు
### - సంత మార్కెట్ కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
### - టిఎంఆర్‌పిఎస్ నాయకులు రెడ్డి పోగు ప్రేమ్ దాస్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** 2009 సంవత్సరం అక్టోబర్ నెలలో వరదల కారణంగా నీట మునిగిన అలంపూర్ పట్టణ నివాసులకు ఆనాటి ప్రభుత్వం కొంతమందికి మాత్రమే స్థలం పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే కొద్దిపాటి వర్షాలు వచ్చినా కాలువ నీరు నదిలోకి పంపే పంపింగ్ సిస్టం పనిచేయకపోతే మొదటగా మునిగే కాలనీ సంత మార్కెట్ కాలనీ ఇప్పటికీ మూడు సార్లు సంత మార్కెట్ కాలనీలో నీరు నిలిచిన సంగతి అధికారులకు తెలిసినా కాలనీవాసులకు కొత్తగా ఇచ్చే స్థలాల్లో ఎవరికి పట్టా గాని స్థలంగానే ఇవ్వకపోవడంతో సుమారు 14 సంవత్సరాలుగా అధికారులకు మాగోడు విన్నవించుకుంటున్నా ఎవరు పట్టించుకోవడం లేదు ఈరోజు స్థలాలు తప్పనిసరిగా సంత మార్కెట్ కాలనీ వాసులకు కేటాయించాలని ధర్నా చేసి కలెక్టర్ రిని కలవడం జరిగిందని రెడ్డిపోగు ప్రేమ్ దాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,అనేకసార్లు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్కు ప్రజల తరఫున వినతి పత్రాలు అందజేయడం జరిగింది 2009 అక్టోబర్ రెండవ తేదీన వచ్చిన వరదల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. సేకరించిన 43 ఎకరాలలో కొంతమంది రాజకీయ నాయకుల పలుకుబడితో వారి వారి అనుచరులకు పట్టస్థలాలను ఇవ్వడం జరిగింది పూర్తిగా నష్టపోయిన సంత మార్కెట్ కాలనీవాసులకు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోతే సంత మార్కెట్ కాలనీవాసుల తో కలిసి పెద్ద ఎత్తున ఆలంపూర్ మున్సిపాలిటీలో ధర్నాను చేపట్టి నిరాహార దీక్షకు వెనుకాడమని తెలిపారు. ప్రజల తరఫున ఎంతటికైనా ముందుకు వెళ్తామని సొంత మార్కెట్ కాలనీలో పెద్ద ఎత్తున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ ఎస్ పి వాగులో విపరీతమైన మురుగువాసన వస్తుందని కాలనీ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం నెలకొందని అనేకసార్లు అట్టి వాగు పై మున్సిపల్ అధికారులకు విన్నవించిన సంబంధం చైర్మన్ కమిషనర్ ఎవరు స్పందించలేదని కేవలం కంటి తూర్పు మాదిరి అధికారులు వచ్చిపోతున్నారు తప్ప వాటి సమస్యకు పరిష్కారం చూపడం లేదని అధికారులపై ఆయన మండిపడ్డాడు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ ప్రాంతం 2009లో వరదలు వల్ల భయంకరమైన పరిస్థితి నెలకొందని ఆలంపూర్ ప్రజలను ప్రభుత్వం అధికారులు పాలించే నాయకులు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు అనేకసార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన ప్రజలకు సర్వే చేయించి పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా అలంపూర్ ప్రజలపై మరియు సంత మార్కెట్ కాలనీవాసులపై వింత వరకు అధికారులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని అన్నారు. వెంటనే జోగులాంబ జిల్లా కలెక్టర్ స్పందించి 43 ఎకరాలలో సంత మార్కెట్ కాలనీవాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేపల్లె దేవదాస్ రాజు అబ్రహం యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ 25 మంది శిక్షణాధికారులతో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించారు. గత వారం రోజులుగా జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ విభాగాల తమ పరిశీలన ఫలితాలను, అనుభవాలను కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ అధికారులను అభినందిస్తూ, ఈ అనుభవాలు మీ భవిష్యత్



ఉద్యోగ జీవితంలో ఉపయోగపడతాయని, ప్రజాసేవ కోసం ఇది మంచి శిక్షణగా నిలుస్తుందని అన్నారు. అలాగే శిక్షణాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ పథకాలు, పురపాలక సంస్థల పనితీరు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గద్వాల్ జిల్లాలోని చేనేత పరిశ్రమ, ఆలయాలు, మార్కెటింగ్, ఉపాధి అవకాశాలు, ప్రసాద్ పథకం,మహిళా శక్తి పథకాలు వంటి అంశాలపై తమకు అవగాహన పెరిగిందని అన్నారు.ఈ క్షేత్రస్థాయి సందర్శన ద్వారా స్థానిక సమస్యలు, పథకాల ప్రభావం గురించి మరింతగా తెలుసుకున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, ట్రైనీ ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏఐఎస్), సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సీసీఎస్) అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తండాలలో రేషన్ డీలర్ షాపులు ఏర్పాటు చేయండి

### - ఇకనైనా ప్రభుత్వం తండాల మీద దృష్టి సారించి తండాలలో రేషన్ డీలర్ షాపును ఏర్పాటు చేయాలని గిరిజన వాసులు ప్రజావాణిలో డిమాండ్

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రజ వాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు బి . జె. వై.యమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, జిల్లా బీజేపీ గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు నరేష్ తండా వాసులతో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత బి. ఆర్.యస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే తండాల గ్రామపంచాయతీ లో డీలర్ షాపు లు ఏర్పాటు చేయకపోడంతో మళ్ళీ పాత గ్రామపంచాయతీ లకు 5 నుంచి 6 కిలోమీటర్లు తండా వాసూలు , మహిళలు, వృద్ధులు, నడుచుకుంటూ రేషన్ సరుకులు తీసుకోవాలంటే ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇకనైనా ప్రభుత్వం తండాల మీద



దృష్టి సారించి తండాలలో రేషన్ డీలర్ షాపును ఏర్పాటు చేయాలని గిరిజన వాసులు డిమాండ్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు నరేష్ నాయక్ డిమాండ్ చేశారు.చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.జె. వై.యమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు, నరేష్ నాయక్, నాయక్,చందు నాయక్,రమేష్ నాయక్,నవీన్ ,రమేష్,శ్రీకాంత్ నరేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు పెంచి పోస్టును క్రమబద్ధీకరించాలి

### -పీయూవీసీకి వినతిపత్రం ఇచ్చిన ఒప్పంద అధ్యాపకుల సంఘ నాయకులు

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డిలకు ఒప్పంద అధ్యాపకుల సమస్యలపై సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశం లో సంఘం నాయకులు మాట్లాడుతూ, యూనివర్సిటీ ప్రారంభం నుంచి అరకొర జీతాలతో పనిచేస్తున్నామని,బోధనతో పాటు ఎన్నో అదనపు డ్యూటీ లు చేస్తున్నామని,నెట్, సెట్, పీహెచ్డీ అర్హతలు ఉన్నపటికీ గత ప్రభుత్వం క్రమభద్దికరణ చెయ్యలేదని,



ఉద్యోగ భద్రత తో కూడిన 7 వ పీ ఆర్ సి అమలు కోసం కృషి చెయ్యాలని కోరారు. సమావేశం లో వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ , సమస్యలపై అవగాహన ఉందని, తన పరిధిలో సమస్య ఉన్న పరిష్కరిస్తానని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ లను రెగ్యులర్ కోర్స్ లు గా మార్చి, పోస్టులు మంజూరు చేయిస్తానని, ఆర్థిక పరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమం లో సంఘం నాయకులు డా భూమయ్య, డా అర్జున్ కుమార్, డా శ్రీధర్ రెడ్డి, డా రవికుమార్, డా పర్వతాలు, డా ప్రభాకర్ రెడ్డి, మాధురి మోహన్ అధ్యాపకులు డా చిన్నాదేవి, సుస్మిత, సుజాత, డా రవికాంత్, డా ఈశ్వర్, రాంమోహన్, నాగరాజు,సురేష్, డా మధు, డా గురుస్వామి,డా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున ప్రతీ వ్యక్తి ఒక మొక్క నాటాలి : కలెక్టర్

### - జిల్లా కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రతీ వ్యక్తి తనపుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కలెక్టర్ పుట్టిన రోజు సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా క్యాంపు కార్యాలయంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడాని కి వచ్చిన జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది, ప్రముఖులు తదితరులు కలెక్టర్ బాదావత్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** డయేరియా, ఎనిమియా ముక్తుభారత్ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోడపత్రికను అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డయేరియా పోస్టర్స్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవకానాలకు, సబ్ సెంటర్లకు, జిల్లా ఆస్పత్రికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ల ద్వారా ప్రజలకు నీళ్ల విరోచనాల వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్ డి ఓ రామచందర్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మత్స శాఖ అధికారి షకీలా భాను, ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ శ్రీధర్ రెడ్డి, వైద్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : ధర్మాగ్రహ దీక్షలో భాగంగా తాసిల్దార్‌కి వినతి



**లింగాల, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) లింగాల మండల శాఖ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల యొక్క పెండింగ్ 4 డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.పిఆర్సి నివేదికను వెంటనే ఆమోదించి అమలు చేయాలని కోరుతూ వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్ పాండు నాయక్ కు అందజేశారు.సత్వరమే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఘనంగా జరిగాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే వెంట ఖిల్లా గణపురం కాంగ్రెస్ యువ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కయ్యానికి సిద్ధం అంటున్న గ్రామ సింహాలు

- పట్టించుకోని అధికారులు
- పిల్లలు పెద్దలు అని తేడా లేకుండా కుక్క కాటుకు ఆసుపత్రుల పాలవుతున్న చూసి చూడనట్టు ఉంటున్న అధికారులు
- కుక్కల బెడద నుండి మమ్ములను రక్షించని మహాప్రభో అంటూ వేడుకుంటున్న జనం
- వారంలో ఒక ఘటన తప్పనిసరిగా జరుగుతున్న నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారు అంటున్న ప్రజల
- త్వరలోనే కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తాము అని తెలిపిన కమిషనర్ లక్ష్మిరెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని వివిధ కాలనీలో గ్రామ సింహాల బెడద విపరీతంగా పెరిగిపోయింది, ప్రస్తుత నాగరిక కాలంలో పట్టణీకరణలో భాగంగా ఊరి చివరన ఉండే అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల అడవుల్లో ఉండే కొన్ని జంతువులు ఊరి మీద పడి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా కోతులు, కుక్కలు, పందులు ప్రజలకు చాలా బెడదగా తయారయ్యాయి ప్రతిరోజు ఏదో ఒక కాలనీలో కుక్క కాటు వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు కొన్నిసార్లు వారంలో ఒకసారి కచ్చితంగా కాలనీలో ఉండే పిల్లలపై కుక్కల ప్రభావం విపరీతంగా ఉంది మొన్న ఆ మధ్య ఒక పిల్లాడిని కుక్కలు కరువగా పిల్లాడు కోమాలోకి వెళ్ళాడు నెలరోజుల తర్వాత కోలుకున్నాడు. ఇలా ఐజ పట్టణంలో కోకొల్లలుగా ఘటనలు జరుగుతున్నాయి. కొన్నిసార్లు మోటార్ వాహనాలపై వెళుతున్న ప్రయాణికులను సైతం బెంబేలెత్తిస్తున్నాయి, అకస్మాత్తుగా రోడ్డు మధ్యలో వచ్చి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వారిని కింద పడేసి ఆసుపత్రిలో పాలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మొన్న మా తమ్ముడిని ఇలాగే ప్రమాదం జరిగితే అర్ధరాత్రి సమయంలో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాం చికిత్స పొందుతూ వారం రోజుల తర్వాత ఇంటికి తీసుకొచ్చాము ఇప్పుడు కోరుకుంటున్నాడు దినసరి కూలి చేసుకునే మా తమ్ముడు ఈ వారం రోజులు కూట గడవక కుటుంబం మొత్తం చాలా ఇబ్బందిలకు గురయ్యారు అని ఐజ నివాసి అయిన రమేష్ అన్నారు. దయచేసి అధికారులు చూసి చూడనట్టు వదిలేయకుండా నామమాత్రపు చర్యలు తీసుకోకుండా పూర్తి చర్యలు తీసుకు వీధి కుక్కలు బెడదల నుండి కాపాడాలని ఉన్నతాధికారులను ఐజ పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎన్నోసార్లు కుక్కలను తీసుకెళ్లారు కానీ మళ్లీ తిరిగి వస్తున్నాయి ఈ కాలనీలో ఉన్న కుక్కలను పక్క కాలనీలో వదిలిపెడుతూ పక్క కాలనీలో ఉన్న ఆ పక్క కాలనీలో వదిలిపెడుతున్నారు అని ప్రజలు వాపోయారు. ఇకనైనా అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆపేసి ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండాలని చేతులు జోడించి ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

***కుక్క కాటు వల్ల రేబిస్ తో మృతి చెందిన యువకుడు..*** గత కొన్ని నెలల క్రితం పట్టణంలో కుక్కల బెడద కారణంగా కుక్క కాటుకు గురైన కాలనీకి చెందిన యువకుడు రేబిస్ వ్యాధికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఆ సమయంలో పట్టణంలో ఈ వార్త సంచలనముగా మారింది అయినా అధికారులు సరైన చర్యలు తీసుకోలేదు కుక్క కాటు గురైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన మెడిసిన్ కూడా సకాలంలో అందడం లేదని కొన్నిసార్లు మెడిసిన్ అయిపోయింది గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళండి అని ఆసుపత్రి సిబ్బంది చెప్పిన సందర్భాలు ఉన్నాయి, ఈ విషయంపై అధికారులు చర్యలు చూపి మందు ఎక్కువగా ఉండేలా చర్య తీసుకోవాలి. ఈ విషయమై మా విలేఖరి కమిషనర్ను సంప్రదించగా గత కొన్ని రోజులుగా ఐజ పట్టణంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగింది అన్న విషయం వాస్తవమే దానిపైన మేము పూర్తి చర్యలు తీసుకోవడానికి పూనుకున్నాము, త్వరలోనే జోగులమ్మ గద్వాల జిల్లాలో ఏబీసీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ఈ సెంటర్లలో కొక్కో కుక్కకి 1300 నుండి 1500 వరకు అమౌంట్ వెచ్చించి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తున్నామని వాళ్లు కుక్కలను తీసుకెళ్లి కుటుంబా నియంత్రణ ఆపరేషన్ తర్వాత తిరిగి వీధుల్లో వదిలేస్తారని దీనివల్ల కుక్కల నుండి వాటి సంఖ్య పెరగకుండా అవి కాటు వేసిన ఇబ్బంది లేకుండా ఉంటుందని త్వరలోనే అవి ఆహారపు సైకిల్ను సమానం చేస్తాయని ఆశిస్తున్నామని ప్రజలు సహకరించాలని అన్నారు.

## బార్డర్ చెక్ పోస్టుల ఏర్పాటు ఇతర రాష్ట్రాల వరి ధాన్యం మన రాష్ట్రానికి వస్తే కఠిన చర్యలు : ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాబోయే ఖరీఫ్ కొనుగోళ్లలో పొరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకపోకలను నివారించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో 06 బోర్డర్ చెక్ పోస్టుల ను ఏర్పాటు చేయడం జరిగిందనిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ జలాల్పూర్ చెక్ పోస్ట్, నారాయణపేట కాన్కుర్తి చెక్ పోస్ట్, దామరగిద్ద చేగుంట చెక్పోస్ట్, కృష్ణ కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్, కృష్ణ సమస్తాపూర్ చెక్ పోస్ట్, ఉట్కూర్. ఉజ్జెల్లి చెక్ పోస్టు మాగనూరు. బోర్డర్ చెక్ పోస్టులో పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టుల వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి జిల్లాలోకి రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్లో ఉన్న హెచె హెచ్ ఓ లు నిరంతరం చెక్ పోస్ట్ పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు రెవెన్యూ అధికారులను నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలి : టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రకటించిన ఒక్క డిఏ ను పునః సమీక్షించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం సాయంత్రం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు డి ఏ ల విడుదల విషయంలో ప్రభుత్వ వైఖరి శోచనీయంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశం అనంతరం కేవలం ఒకే ఒక డిఏ మాత్రమే ప్రకటించడం ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్రంగా నిరాశ పరచిందని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న నాలుగు డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే పిఆర్సి ప్రకటించి అమలు చేస్తామన్నారని తదనుగుణంగా %ూ=జ% రిపోర్ట్ వెల్లడించి మెరుగైన ఫిట్మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌కు బరోసాలేని సిపిఎస్ ను రద్దుచేసి రాష్ట్రం లో ఓల్డ్ పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 317 జీవోను బాధితులందరికీ స్థానికత ఆధారంగా సొంత ప్రాంతాలకు పంపకుండా కేబినెట్ సబ్ కమిటీ కేవలం స్పౌజ్ మ్యూచువల్ స్పెషల్ కేటగిరి మొదలగు వాటికి పరిమితం చేయడం అన్యాయమని, వెంటనే 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా కేటాయింపులు చేయాలని కోరారు. అలాగే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆదాయ పన్ను చెల్లింపు స్లాబ్ ను 12 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ డబ్ల్యూ ఎస్ కోటా ను ఎనిమిది లక్షల ఆదాయం వరకు అనుమతించి ఉద్యోగ ఉపాధ్యాయులకు 5 లక్షల కి ఆదాయపు పన్ను వసూలు చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో రిటైర్డ్ ద్వారా ఏర్పడిన జిహెచ్ఎం మరియు స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను నెలనెలా పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లో ఉపాధ్యాయ సంఘాలు విద్యావేత్తలతో సంప్రదింపులు చేయకుండా ఎన్ ఈ పి 2020 ని పరోక్షంగా ప్రవేశ పెట్టే ఆలోచన రాష్ట్ర భవిష్యత్తుకి మంచిది కాదని సూచించారు. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హమీద్, జిల్లా కార్యదర్శులు బి వెంకటేష్, పి.శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, చిరంజీవి, కృష్ణయ్య జిల్లా నాయకులు రామన్ గౌడ్ ,చంద్రయ్య ,శ్రీరామ్, ఆంజనేయలు,నారయ్య, అక్బర్, శరత్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వానికి ఆకర్షితులై బిజెపిలో చేరికలు

### - బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండల కేంద్రంలో మంగళి గడ్డ తండా నుంచి భారతీయ జనతా పార్టీ గిరిజనా మోర్చ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో తండా యువకులు నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపి పార్టీ లోకి బి. జె. వై.యమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్, చందు నాయక్, శ్రీకాంత్ నాయక్,నవీన్, శ్రీకాంత్, మల్లేశ్, రమేశ్, వంశీ నాయక్,నరేందర్ అరవింద్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం

**మద్దూరు మేజర్ న్యూస్** : కొత్తపల్లి మండలంలో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సంస్థ చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి గ్రామ క్లస్టర్ మండల వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తే బాగుంటుంది అనే విషయంతో పాటు అధికారులు చర్చించారు, సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ మండలంలో అందరి సపోర్టు ఎంతైనా అవసరం ఉందని సహాయ సహకారాలతో కలిసి పని చేస్తే గ్రామస్థాయిలో ఉండేటటువంటి సమస్యలను పిల్లలకు స్త్రీలకు యువతకు యువకులకు ఉన్నటువంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ సమస్య లేకుండా హింస లేకుండా సమాజంలో అందరూ సమానత్వంతో నడవాలని మా యొక్క సంస్థ ముఖ్య ఉదేశ్యమన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ , గిర్దవరి మధు, కోఆర్డినేట్ నాగమ్మ, పద్మ, రిసోర్స్ మెంబర్ జి వెన్నెల, వాలెంటర్ కొత్తపల్లి నరేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్** : మండల పరిధిలోని కాట్రేవ్ పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలకు రాయికోడు గ్రామ ఉప్పరి రంజిత్ సాగర్ తమ తండ్రి ఉప్పరి వేణుగోపాల్ జ్ఞాపకార్థకంగా ప్రొజెక్టర్ ను విద్యార్థులకు క్విజ్,ఆటలు నిర్వహించి వాళ్లకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, రంజిత్ సాగర్ కు విద్యార్థులు,ఉపాధ్యాయుల తరఫున ధన్యవాదాలు చెబుతూ ఇలాంటి కార్యక్రమాలు మీరు ఇంకా ఎన్నో చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ సాగర్ మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలకు నాకు తోచిన చిన్న చిన్న సహాయాలు చేస్తూ ఉంటాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్ కుమార్ ప్రవర్ధన్ రెడ్డి, రాజేష్, శ్రీకాంత్, పూజిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్




**లింగాల, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్య వహించకుండా సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. సోమవారం కొత్తచెరువు తాండ, అంబటిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులు కొత్త ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉంటూ పాఠశాలలో చక్కని క్రమశిక్షణ అలవర్చి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేయాలని కోరారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

## నేడు డీఈఓ కార్యాలయంలో సర్టిఫికేట్ల పరిశీలన

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్** : జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లో డీఎస్సీ - 2024 ఎస్ జి టి (స్పెషల్ ఎడ్యుకేషన్) అభ్యర్థులకు నేడు ఉదయం 10.30 గం.లకు సర్టిఫికేట్ల పరిశీలన ఉంటుందని 1 : 3 నకు ఎంపిక కాబడిన అభ్యర్థుల వివరాలు deonarayanpet.weebly.com వెబ్ సైట్ నందు ఉంచబడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున సంబదిత అభ్యర్థులు తప్పని సరిగా హాజరు కాగలరని కోరారు.

# పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవడమే లక్ష్యం...!

**- పదవి లేకున్నా ప్రజా సంక్షేమానికి కృషి....! - సొంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులు....!**

**- నిరుద్యోగ యువతకు, పేద విద్యార్థులకు చేయూత....! - ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండ .....!**

**- గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్న కాయితి ఆశాదీప్ రెడ్డి**







**కల్వకుర్తి మేజర్ న్యూస్** : కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి తన పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో తన సొంత డబ్బులతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తన సొంత గ్రామమైన తాండ్రలో దాదాపు 30 లక్షలతో ఇప్పటికే వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశారు, గ్రామంలోని ఎస్సీ కాలనీలో 9 లక్షలతో 150 మీటర్ల సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశారు, అదేవిధంగా నాలుగు లక్షల 50 వేల తో హరిజనవాడలో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది, ఎస్సీల అవసరాల కోసం మూడు లక్షలతో మినీ ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేశారు, ముస్లిం సోదరులకు మజీద్ వద్ద మూడు లక్షల 50 వేల రూపాయలతో శుద్ధ జల యంత్రాన్ని ఏర్పాటు చేశారు, ఒక లక్ష రూపాయలతో శాలివాహన సంఘ భవనం స్లాబ్ ను వేయించడం జరిగింది, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక లక్ష రూపాయలతో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు, ప్రైమరీ పాఠశాల విద్యార్థుల కోసం ఎల్ఈడి టీవీ ని ఏర్పాటు చేశారు, గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎల్ఈడి స్తంభాన్ని ఏర్పాటు చేశారు, గ్రామంలోని దేవాలయాల అభివృద్ధి కూడా తన వంతుగా కృషి చేస్తున్నారు, రైతు కుటుంబంలో పుట్టిన ఆశాదీప్ రెడ్డి సేద్యంపై రైతులను ఎప్పటికప్పుడు అడుగుతూ తమ బాగోగులు





తెలుసుకుంటున్నారు, పేద విద్యార్థుల పై చదువులకు, నిరుద్యోగ యువతకు చేయూతనందిస్తూ తనవంతుగా సహకరిస్తున్నారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ఆస్పత్రి ఖర్చులకు సైతం ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు, పదవిలో ఉన్న నాయకులు కమిషన్ల కోసం పనిచేస్తుంటే ఏ పదవి లేకున్నా పేద ప్రజల అభివృద్ధే అద్వేయంగా ముందుకు సాగుతున్నారు, పిలిస్తే పలికే నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతున్నారు, ఏ పండగ వచ్చిన తన ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజల ఆకలి తీరుస్తున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు, ఆశాదీప్ రెడ్డి చేస్తున్న సేవల పై ప్రజలు ప్రశంసలు గుప్పిస్తున్నారు, ప్రజల మధ్యలో ఉండి ప్రజల సంక్షేమానికి పాటుపడే నాయకుడు కాయితీ ఆశాదీప్ రెడ్డి అని, ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజలు ఆకాంక్షించారు, గ్రామానికే కాకుండా నియోజవర్గంలోని పేద ప్రజలకు తన సేవలను అందిస్తున్నారు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్న నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఉన్నత పదవి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.


**మా కాలనీలో సిసి రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేశారు....**



మా కాలనీలో 150 మీటర్ల పొడవున తొమ్మిది లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం చేయడం పట్ల సంతోషంగా ఉంది, వర్షం వస్తే రోడంత బురదమయంగా ఉండేది, డ్రైనేజీ లేక రోడ్డుపై మురుగు నీరు పారేది, దోమల ఈగలతో ఇబ్బందులు ఎదుర్కొన్నాం, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా కళ నెరవేరింది. ఆశాదీప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

**- పుల్లమ్మ తాండ్ర గ్రామం**

**ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు..**



గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చినా కాయితి ఆశాదీప్ రెడ్డి అండగా నిలబడి ఆదుకుంటున్నారు, పేద విద్యార్థులకు, యువతకు చేయూతనదిస్తున్నారు, ఏ పదవి లేకున్నా గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారు, ఇలాంటి నాయకుడు మా ఊర్లో ఉండడం మా అదృష్టం.

**- రామస్వామి తాండ్ర గ్రామం**

## పాఠశాల విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని పెంపొందించాలి : ఎంఈఓ బలరం



**దేవరకద్ర మేజర్ న్యూస్** : నేడు మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమికున్నత పాఠశాల మరియు హై స్కూల్ పాఠశాలల హెడ్మాస్టర్ల కు. పాఠశాలల విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని పెంపొందించాలి అని ముఖ్య ఉద్దేశం. సమావేశం సందర్భంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలల విద్యార్థుల యొక్క సామర్థ్యాలు పెంచాలని అనునిత్యం పర్యవేక్షణ కొనసాగుతుందని మరి జిల్లా కలెక్టర్ .సూచించిన అంశాలన్నీ చెప్పడం జరిగింది మరియు ప్రతి పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేయాలని మరియు పదవ తరగతి విద్యార్థుల ను ఎస్ఎస్సి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా అందరూ ఇప్పటినుండే ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకొని ఇంప్లిమెంట్ చేయాలని మరి అందరూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు ధారాళంగా చదవడానికి మరియు రాయడానికి చతుర్విధ ప్రక్రియలు చేసే విధంగా ఉండాలని చెప్పడం జరిగింది మరియు జిల్లా అధికారులు ఎప్పుడు తనిఖీ చేసిన విద్యార్థులు సామర్థ్యాలు పరిశీలిస్తారు కనుక వారిని విద్యార్థులను ప్రతిభావంతులుగా చేయాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని తెలియజేయడం జరిగింది మరియు పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా పచ్చదనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరి ప్రతి విద్యార్థి యొక్క ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పడం జరిగింది దీనిలో పాల్గొన్నవారు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఆఫీస్ సిబ్బంది.తది తరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన టి పి యు ఎస్ ఉపాధ్యాయులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు బియ్యలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలంపూర్ టి పి యు ఎస్ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సోమవారం రోజు ఉపాధ్యాయులు ఆలంపూర్ తాసిల్దార్ మంజులకు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కుట్టేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసి పది నెలలు అవుతున్న ఉద్యోగులపై ఎలాంటి న్యాయమైన కోరికలను డిఏలను ప్రకటించలేదని అన్నారు. బకాయి పడ్డ నాలుగు బియ్యలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఈ కుట్టేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పిఆర్సి కమిటీని తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై మూడు అంశాలను వచ్చేనెల 22వ తేదీలోపు అమలు చేయాలని లేనిచో 23వ తేదీ నుంచి హైదరాబాదులోని ధర్మ గ్రహ దీక్ష చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర గ్రామంలో ఎల్ఆర్ఎస్ స్థలాల పై పరిశీలన చేస్తున్న మండల అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్** : దేవరకద్ర పట్టణంలోని ఎల్ఆర్ ఎస్ లో భాగంగా ప్లాట్లను ఆన్లైన్ నందు నమోదు చేయు విధానాన్ని. మండల కేంద్రంలోని సోమవారం నాడు మండల అధికారులు. ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ అధికారి ఆర్ఐ. గ్రామపంచాయతీ ఇవో సీత నాయక్ ప్రజా ప్రతినిధులు కలిసి. ప్లాట్ల యజమానుల స్థలంలో పరిశీలిస్తు. ఆన్లైన్ నమోదు. వివరాలను తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీకి రవీందర్ రెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయం

### - బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు ప్రశంసనీయమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తాలు రెడ్డిగారి రవీందర్ రెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా రవీందర్ రెడ్డి చిత్రపటానికి మాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ్ కుమార్, గౌస్, శేఖర్, రామస్వామి, బండి నాగరాజ్, సురేందర్ రెడ్డి, యాదయ్య, రమేష్ ముదిరాజ్, కమ్మరి నరేష్, సుధాకర్ రెడ్డి, విట్టల్ ,జావిద్ ,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ సభ్యుల సమస్యల పరిష్కారానికే నిధి ఆప్కే నికాత్ : నోడల్ ఆఫీసర్ ప్రసాద్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రావిడెంట్ ఫండ్ వాటాదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం 'నిధి ఆప్కే నికాత్ 2.0' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా పీఎఫ్ నోడల్ అధికారి ప్రసాద్ కుమార్ తెలిపారు.సోమవారం స్థానిక పాలమూరు యూనివర్సిటీ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిఎఫ్ ఖాతాదారుల సమస్యలు నమోదు చేసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు,ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఈపీఎఫ్ఓ పోర్టల్ లో నమోదు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు మాట్లాడుతూ హైయ్యర్ పెన్షన్ కొరకై పంపిన డిమాండ్ నోటిసుల ప్రకారం గత నాలుగు నెలల క్రితం డబ్బును జమ చేసిన వారికి ఇంకా హైయ్యర్ పెన్షన్ ను ఫిక్సు చేయలేదని,అలాగే 2015 నుండి రిటైర్డ్ అయిన వారికి డిమాండ్ నోటీసులు జారీ చేయకుండా,ఇటీవలే రిటైర్డ్ అయిన వారికి డిమాండ్ నోటీసులు పంపించడం సరికాదని ఆక్షేపించారు. సమస్యల పరిష్కారానికి ప్రధాన కార్యాలయానికి నివేధిస్తామని నోడల్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అసిస్టెంట్లు ప్రణిత్ రెడ్డి, హర్షిశర్మ, ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ అరబ్ అనీస్,అసిస్టెంట్ అజిత్,బుచ్చన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సిడిసి చైర్మన్ బాబన్నకు గౌడ సంఘం నాయకులు ఘన సన్మానం



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా సిడిసి చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబన్న) ని కొత్తకోట గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ నాయకులు శాలువతో ఘనంగా సత్కరించే ఆర్థిక శుభాకాం క్షలు తెలియ జేశారు. అందరితో కలివిడిగా కలిసిమెలిసి సంతోషంగా ఉంటూ రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మరిన్ని పదవు ల్లో అంచలం చెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కొత్తకోట గౌడ అధ్యక్షులు వెంకటన్న గౌడ్. కొత్తకోట గౌడ మండల నాయకులు కూల్ డ్రింక్ జనార్దన్ గౌడ్. మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎల్ఐసి కృష్ణ గౌడ్, రాష్ట్ర ఫిలిం బోర్డ్ డైరెక్టర్ పప్పా నరేందర్ గౌడ్ ,బిజెపి యువ నాయకులు రాచాల చక్రవర్తి గౌడ్, లచ్చ గౌడ్ ,ఆవుల రాఘవేందర్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్ అమ్ముడబాకుల మాజీ సర్పంచ్, జనరల్ సెక్రెటరీ తిరుపతయ్య గౌడ్, సాయన్న గౌడు, మన్యం గౌడ్, పబ్బ జలంధర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్ ,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలకు విద్యుత్ కంచ ఏర్పాటు చేయొద్దు : ఎస్సై గోపాల్పేట్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు పంట పొలాలకు విద్యుత్ కంచ ను ఏర్పాటు చేయవద్దని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు పంట పొలాలకు అడవి పందులు దాడి చేస్తాయని వైరు ఏర్పాటు చేసి కరెంట్ షాక్ ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అలాంటి పొరపాట్లు రైతులు చేయవద్దని తెలిపారు ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే ఆ రైతు పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని రైతులు గమనించాలని ఎస్సై తెలియపరిచారు.

## రైతాంగా నిరసన సదస్సు కోసం ప్రజలను సమయాత్తం చేస్తున్నా బిఆర్ఎస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మండలంలోని గ్రామగ్రామనా పర్యటన చేస్తూ పార్టీ కార్యకర్తలలో జోష్ పెంచుతూ మంగళవారం వనపర్తి లో జరిగే రైతాంగా నిరసన సదస్సు కోసం పార్టీ కార్యకర్తల ను, ప్రజలను, రైతులను సమయాత్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా సీనియర్ నాయకులు దొడ్ల రాములు, మాజీ జడ్పీటీసీ బోర్ల భీమయ్య,మాజీ ఎంపీపీ సేనాపతి,మండల నాయకుడు శివరాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ జగదీష్, రాములు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని, అధికారంలో కు వచ్చి పది నెలలు దాటినా హామీలు నెరవేర్చలేదు, రైతులను ఇబ్బందులు గురిచేస్తూ రైతుబంధు ఇయ్య లేదు, వారి పండించే ధాన్యం కొనుగోలు చేయడం లేదు,ఇప్పటికి కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. అర్హులైన వారికి పిక్షన్ ఇచ్చి వాటి మొత్తం కూడా పెంచుతామ్మన్నారు, అది చేయలేదు.కల్యాణ లక్ష్మి, షాదిముబారాక్ ఆర్థిక సహాయం తో పాటు తులం బంగారం ఇస్తామన్నారు, అది ఎక్కడ.విటనెన్నీటికి ప్రభుత్వం దగ్గర నిధులు లేవని చెప్పి ప్రజలను మభ్యపెట్టి,మూసి నది ప్రక్షాళన పేరిట ప్రజాధనం దోచుకుందామంటే దానిని బట్ట బయలు జేసిన కేటీఆర్ మీదా నిందలు వేస్తూ, ప్రభుత్వం పబ్బం గడుపుతూ నిధుల పేరిట అప్పులు జేస్తూ కాలం వెళ్ళాదిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం గద్దే దిగాలని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో నాగపూర్, బండారయిపాకుల, కొంకలపల్లి, గ్రామాల పార్టీ నాయకులు,రాజవర్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నారాయణ ,ప్రతాప్ రెడ్డి,కిరణ్ మాజీ సర్పంచ్ పాపులు,నిరంజన్, చందు, లింగస్వామి, పరుశరామ్, లక్ష్మణ్, భాస్కర్ రెడ్డి,రాము కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోండి

### : జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బిట్లీ రాజశేఖర్ యాదవ్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలో వనపర్తి జిల్లా కేంద్రం నుండి ఆత్మకూరు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని మదనాపురం మండలం దంతనూరు గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 61,62,63,64,73 లో నిర్మాణం చేసిన ఎం పీ ఆర్ కన్స్ట్రక్షన్ కేసర్ వల్ల వచ్చే దుమ్ము ధూళి వల్ల వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. అదే విధంగా ఎం పీ ఆర్ కన్స్ట్రక్షన్ కేసర్ లోపల నుండి పెద్ద పెద్ద వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నది. కేసర్ నుండి వచ్చే దుమ్ము ధూళి వాహనదారుల కళ్ళల్లో పడి చాలా ఉంది యాక్సిడెంట్ కి గురైనారు. అదేవిధంగా దీనికి పక్కనే అనుకోని ఉన్న గాయత్రి మణి రెడ్ మిక్స్ కాంక్రీట్ ఆర్ ఎం సి గోవిందాహల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 216 లో ఏర్పాటు చేసినారు. దీనివల్ల కూడా వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉన్నది. అదేవిధంగా పెద్ద పెద్ద వాహనాలు భారీ లోడ్లతో వెళ్లడం వల్ల రోడ్లు కూడా గుంతల మయంగా తయారైనాయి. కాబట్టి ఈ యొక్క ఎం పీ ఆర్ కన్స్ట్రక్షన్ కేసర్ ను గాయత్రి మణి పేరు మీద గల రెడ్ మిక్స్ కాంక్రీట్ ఆర్ ఎం సీ ను అక్కడి నుండి తొలగించే విధంగా చర్యలు తీసుకోగలరని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తపస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం



**దామరగిద్ద:** ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సి వెంటనే ప్రకటించాలని తపస్ రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఈరోజు తపస్ దామరగిద్ద శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు తపస్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్లో ఉన్న మూడు డిఏలు మరియు పిఆర్సి ని వెంటనే ప్రకటిస్తామని చెప్పడం జరిగిందని, అలాంటిది అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఐదు డి ఏ లలో కేవలం 1 మాత్రమే కంటితడుపుగా ప్రకటించడం చాలా శోచనీయమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని చెప్పినటువంటి ప్రభుత్వము ఇప్పటివరకు ఆదిశగా ఎలాంటి ప్రయత్నం చేయకపోవడం చాలా విద్దూరమని చెప్పడం జరిగింది. రాబోయే కాలంలో జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల ముందు ధర్నా , నవంబర్ 23 న ఇందిరాపార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయుటకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు, తదుపరి ఎమ్మార్వో జయరాములుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది, ఎమ్మార్వో మాట్లాడుతూ తపస్ మండల శాఖ ప్రతిపాదించిన న్యాయమైన డిమాండ్లను తమ పై అధికారులకు చేరవేస్తానని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతయ్య,శ్రీనివాసరెడ్డి, అంబరీష్,మండలబాధ్యులు శంకర్, లక్ష్మణ,విష్ణు,నరేష్ పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో ఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం - డిఇఓ గోవిందరాజులు

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో కేజీబీవీల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎం, అకౌంటెంట్లుగా పని చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లాలో ఏఎన్ఎం-01, అకౌంటెంట్ -07 ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కోడేరు, పదరా, బిజినపల్లి, అమ్రాబాద్ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్లు పోస్టులు, వంగూరు కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్మీడియట్తో పాటు ఏఎన్ఎం శిక్షణ పొందిన సర్టిఫికెట్ ఉండాలన్నారు. అకౌంటెంట్ కోసం గ్రాడ్యుయేట్ కామర్స్??, ఎంకమ్ సర్టిఫికెట్, బికమ్ కంప్యూటర్, బేసిక్ కంప్యూటర్ కలిగి కోర్సులు కలిగి ఉండాలన్నారు. నాగర్ కర్నూల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నందు ఖాళీగా ఉన్న 1 అకౌంటెంట్ పోస్టుకు పురుష అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఈనెల 29వ తేదీ నుండి నవంబర్ 6వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకుని సమర్పించాలని కోరారు.

## నర్వ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం : ఎస్సై సి కురుమయ్య




**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీసులు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మండల పోలీసు స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి. అమరవీరులైనటువంటి పోలీసులను ల్ స్మరించుకున్నారు. ఎస్సై కురుమయ్య విద్యార్థులకు పోలీస్స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, సీసీ కెమెరాలపై, బ్లూ కోల్ట్, డయల్ 100,షీ టీం, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు,శ్రీకాంత్,శంకర్,అనంతరెడ్డి,లేడి కానిస్టేబుల్ దేవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ చట్టాలపై రైతులకు అవగాహన సదస్సు : సీనియర్ సివిల్ న్యాయమూర్తి డి ఇందిరా



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగాన్ని పై వాటీకి సంబంధించి లీగల్ చట్టాల పైన ప్రతి ఒక్క రైతు అవగాహన తెలిసి ఉండాలని ఈరోజు. స్థానిక రైతు వేదికలు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వారు హజరై మాట్లాడుతూ రైతులకు భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు మరియు వాటి పరిష్కారాలు, సాగు భూమిలో బోర్లు వేసుకునేముందు తీసుకోవలసిన అనుమతులను గురించి, మరియు రైతులకు గల సాధారణ సమస్యలను అడిగి వారి సందేహాలను తీర్చడం జరిగింది.అని.అదేవిధంగా రైతులు తమకు గల సమస్యలను కోర్టుకు వెల్లకుండ లోక్ అధాలత్ చట్టాన్ని ఆశ్రయించి ఎలాంటి లాయర్ ఫీజు, ప్రాసెసింగ్ రుసుములు లేకుండ పిటిషన్ వేసి పరిష్కరించుకునే సదుపాయాలు ఉన్నాయని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వ్యవసాయ సహాయ సంచాలకులు యశ్వంత్ రావు మండల వ్యవసాయ అధికారి. రాజేందర్ అగర్వాల్ .ఎస్.ఐ. నగన్న. వ్యవసాయ విస్తారణ అధికారులు మరియ రైతులు పాల్గోనడం జరిగింది.

## ఉచిత యోగ విజ్ఞాన మరియు హెూమియోపతి వైద్య శిబిరం విజయవంతం చేయండి

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా లయన్స్ క్లబ్ మరియు పతంజలి యోగ సమితి దామరగిద్ద వారి ఆధ్వర్యంలో తేదీ 30 అక్టోబర్ 24 బుధవారం ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు యోగ విజ్ఞాన శిబిరం మరియు ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు హెూమియోపతి వైద్య శిబిరం విశ్వ మానవతా సేవా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి సహకారంతో నిర్వహించబడును.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పతంజలి యోగ సమితి అధ్యక్షులు కే సురేష్ మరియు విశ్వ మానవ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్ పాల్గొంటారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోగలరని నిర్వాహకులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కే భీమయ్యగౌడ్ కార్యదర్శి రవీంద్రనాథ్ కోశాధికారి బసిరెడ్డి మరియు పతంజలి యోగ సమితి అధ్యక్షులు యమ్ అశోక్ సభ్యులు టి వెంకట రాములు ఆర్ఎంపి టి బాల వెంకటరమణ మరియు బక్క వీరప్ప తెలియజేసినారు.

### క్షేత్ర సహాయకులుకు పే స్కేల్ అమలు చేయాలి : జిల్లా కలెక్టర్‌కి వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులకు పే స్కేల్ అమలు చేయాలని కోరుతు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ పథకం పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు సోమవారం రోజు సిఐటియు జిల్లా నాయకులు మహమ్మద్ ఆలీ నరహరి అద్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. క్షేత్ర సహాయకులకు నష్టం కల్గించే సర్క్యులర్ 4779ను రద్దు చేయలని, కనీసవేతనం 26 వేల రూపాయాలు ఇవ్వాలని, కలెక్టరు ను కోరారు. ఇట్టి కార్యక్రమంలో వివిద మండల క్షేత్ర సహాయకులు శేఖర్, కేశవులు, మాణిక్యప్ప, కృష్ణ, దేశ్యబయక్ బాలకృష్ణ, బాలప్ప తో పాటు దాదాపు 50 మంది క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి వైస్ చైర్మన్ కోణంగేరీ హనుమంతు ఆధ్వర్యంలో నూతన కమిటీ మొదటి సమావేశం జరిగింది ఈ సందర్భంగా తమపై నమ్మకం ఉంచి ఈ కమిటీలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతూ ధన్యవాద తీర్మానం చేయడం జరిగింది. తర్వాత మార్కెట్ యార్డ్ కు సంబంధించిన అభివృద్ధి పనుల గురించి, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు సహకారాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు అధికారులు పాల్గొన్నారు.

## కుల గణన పై 30న సమావేశం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రములో కుల గణన చేయుటకు బీసీ కమిషను ను ఏర్పాటు చేయడం జరిగినదనీ జిల్లా బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్ తెలిపారు.ఈ కమిషన్ నవంబర్ 8 నాడు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూచనలు, సలహాలు, అభ్యంతరాలు స్వీకరించుటకు నిర్ణయించిందని తెలిపారు. ఈ సమావేదానికి నారాయణ పేట జిల్లా నుండి అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనే విదంగా తీసుకొనే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 30న ఉదయం 10.30 గంటలకు నారాయణపేట జిల్లా వెనుక బడిన కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం బాల రక్ష భవనం రెండవ ఫ్లోర్ లో బీసీ సామాజిక నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నారాయణ పేట జిల్లా కు చెందిన బీసీ నాయకులు అన్ని సామజిక వర్గాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన వలసినదిగా కోరారు.

## బోర్డర్ చెక్పోస్టుల ఏర్పాటు: జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాబోయే ఖరీఫ్ కొనుగోళ్లలో పోరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకపోకలను నివారించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో 06 బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. జలాల్పూర్ చెక్ పోస్ట్,కాన్కుర్తి చెక్ పోస్ట్, చేగుంట చెక్పోస్ట్, కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్, సమస్తాపూర్ చెక్ పోస్ట్, ఉజ్జెల్లి చెక్పోస్ట్, ఈ బోర్డర్ చెక్పోస్ట్ లో పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, చెక్పోస్టుల వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి జిల్లాలోకి రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్లో ఉన్న ఎస్ హెచ్ ఓ లు నిరంతరం చెక్ పోస్ట్ పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు రెవెన్యూ అధికారులను నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు.

## శాంతియుత వాతావరణంలోనే అభివృద్ధి సాధ్యం

### నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొడ్ల రాజు



**లింగాల, మేజర్ న్యూస్:** శాంతియుత వాతావరణం లోనే అభివృద్ధి సాధ్యమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు,మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు సమాజంలో శాంతిభద్రతలు క్షీణించకుండా తమ ప్రాణాలను సహితం పనంగా పెట్టి ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తూ సమాజ సేవలో పోలీసుల పాత్ర అమోఘమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకారం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సామాజిక సేవలు యువత ముందుండాలని ప్రజలను చైతన్యవంతులను చేసినప్పుడు నేరాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బాలాజీ నాయక్, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన బండ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకెంపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి శ్రీనివాసులు సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, యశోదా హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించి, కుటుంబసభ్యులని ఓదార్చి, సంబంధిత డాక్టర్స్ తో మాట్లాడి వీలైనంత త్వరగా మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## నవంబర్ 3, 4 న సిపిఎం జిల్లా మహాసభలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో నవంబర్ మూడు నాలుగు న సిపియం రెండవ జిల్లా మహాసభలు జరగనున్నాయని మహాసభలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ,టి సాగర్ తెలిపారు.సోమవారము మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబరు 3న పట్టణ కేంద్రంలో గొప్ప బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, గోవింద్ రాజ్, ఉద్మల్ గిద్ద గోపాల్, బండమీది బల్ రామ్,అంజిలయ్య గౌడ్, జోషి, దస్తప్ప అశోక్, కాశప్ప, మహ్మద్ అలీ, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అండర్ 23 క్రికెట్ జట్టుకు జశ్వంత్ ఎంపిక పట్ల హర్షం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రికెట్ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఎంపికల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు జశ్వంత్ తెలంగాణ ఉమ్మడి జిల్లా అండర్ 23 జట్టుకు ఎంపిక కావడం పట్ల కల్వకుర్తి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. నవంబర్ 4వ తేదీ నుంచి వరంగల్ జిల్లా కేంద్రంలోని మైదానంలో ఆడనున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల టోర్నీలో జశ్వంత్ చక్కగా రాణించి జిల్లా జట్టుతో పాటు కల్వకుర్తి ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని వారు కోరారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పురపాలక పరిధిలోని 22,18 వార్డులలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పుర చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యతగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని గుత్తిదారునికి సూచించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహమ్మద్ షాహెద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు సైదు బాబు, బోజిరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, నాయకులు జూలూరి రమేష్ బాబు, నూనె శ్రీను, బావండ్ల మధు, శానవాజ్ ఖాన్, తాహెర్ అలీ, శ్రీధర్ రెడ్డి, మాధవ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, నగేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటాలి

### స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని స్వామి వివేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ నగర్ ప్రాథమిక పాఠశాలలో కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ – జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో "ఎక్ పెడ్ మా కా నామ్" అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి "అనే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి నీరు పోశారు, ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతీ ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వలన ప్రకృతి బాగుంటుందన్నారు, కాలుష్య నివారణకు మొక్కలు ఒక్కటే మార్గమని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత ,ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్ ,అంగన్వాడీ టీచర్ ఫాతిమా సేవా బృందం సభ్యులు లక్ష్మీనారాయణ ఉన్నారు.

## శివ మండల దీక్ష గోడ పత్రిక విడుదల...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కార్తీక మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో శివ భక్తులకు మండల దీక్ష గోడ పత్రిక ను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆవిష్కరించారు. నవంబర్ నెలలో 02 వ తేదీ నుండి డిసెంబర్ 11 వ తేదీ వరకు శివ మండల దీక్షలు కొనసాగుతాయని గురు స్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు, 03 వ తేదీ నుండి 10 తేదీ వరకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం స్థానిక లక్ష్మీ పద్మావతీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతాయన్నారు, ఈ కార్యక్రమంలో రిషి, రాజు, సాయి, శ్రీశాంత్, చరణ్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి కి 80 ఫిర్యాదులు-జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 80 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, దేవ సహాయం తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజావాణికి అధిక మొత్తంలో ధరణి సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కావున అధికారులు త్వరితగతిన ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనివ్వాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 35 ) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ రామచందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గాలి కుంట వ్యాధికి నిరోధక టీకాలు పంపిణీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్లేర్ పశువైద్యాశాలలో ఉచిత గాలికుంటు వ్యాధికి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువు సంపద కలిగిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. టీకాల వలన పశువులు ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం పశువైద్యశాల భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి ఈశ్వర్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ గిరి కుమార్, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మంజుల

**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా సోమవారం రోజు తాసిల్దార్ మంజుల నూతన కమిషనర్ గా అదనపు బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ సరస్వతి ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో అలంపూర్ తాసిల్దార్ మంజులకు మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలను ప్రభుత్వం చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆమె సోమవారం రోజు మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ నిర్వహించిన సమావేశానికి హాజరు కావడం జరిగింది.

## ధన్వాడ, పోలీస్ స్టేషన్లోలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధన్వాడ, పోలీస్ స్టేషన్లో పోలీసు అధికారులు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సమాచారాన్ని మరియు పోలీస్ స్టేషన్లో పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వర్తించే విధులకు సంబంధించిన విషయాలను మొదలగు విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ధన్వాడ ఎస్ఐ రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ ఎస్సై రమేష్, నర్వ ఎస్సై కుర్మయ్య పోలీసు సిబ్బంది, విద్యార్థులు మొదలవారు పాల్గొన్నారు.

## పెండింగ్ డి ఎ, పిఆర్సి విడుదల కొరకై ధర్మాగ్రహ దీక్ష లో భాగంగా తహసిల్దార్ కి వినతిపత్రం తపస్



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల రెవెన్యూ అధికారి ధన్వాడ కార్యాలయంలో తపస్ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ధన్వాడ మండలం నందు ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెండింగ్ డీఏలు, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు విడుదల, పిఆర్సి అమలు కొరకై వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అనుపాటి మల్లికార్జున్ మండల అధ్యక్షులు సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, గోవింద్,చిన్న రాయుడు, మండల కార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్, వెంకటేష్,శంకర్,మన్మధ కుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేట ఉపాధ్యాయురాలు డాక్టరేట్ ప్రదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** పట్టణంలోని శివాజీ నగర్కు చెందిన వై శారద హింది విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు ప్రస్తుతం శారద ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలోని ఆదిబట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హింది స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు ఇందు వశిష్ఠకె కావ్యమే సంవేదన ఔర్ షిల్ప్ అనే అంశం పై డాక్టర్ విజయకుమార్ జాదవ్ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా ఉస్మానియా యూనివర్శి సిటీ ఆర్ట్స్ కాలేజ్ హింది విభాగం నుండి డాక్టరేట్ పొందినందున సోమవారం ఉపాధ్యాయులు బంధు మిత్రులు శివాజీ నగర్ వార్డ్ ప్రజలు ఆమెను అభినందనలు తెలిపారు.

## ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి సతీమణి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశిగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం రోజు కేంద్రమంత్రి కుమారస్వామి సతీమణి అనిత కుటుంబ సభ్యులతో ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా 9 నవబ్రహ్మ ఆలయాల చరిత్రపై కేంద్రమంత్రి కుమారస్వామి సతీమణి అక్కడి ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారు ఈ ప్రాంతంలో ఉండడం ఎంతో అదృష్టం చేసుకున్న వారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆలయ ఈవో ఆమెకు మర్యాదపూర్వకంగా పట్టు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఉట్కూరులోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన రహదారిపై ఎస్సై కృష్ణంరాజు అధ్వర్యంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు వాటి పై ఉట్కూరు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలు కార్ల అద్దాలపై బ్లాక్ ఫిలిం ఉన్న వాటి పై జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు మాట్లాడుతు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని మరియు సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు.

## టీ ఓ ఎస్ ఎస్ ఓపెన్ ఇంటర్ గోడ పత్రిక విడుదల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శ్రీ సాయి కో-ఆపరేటివ్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ లెక్చరర్ లు సోమవారం టి ఓ ఎస్ ఎడ్ ఓపెన్ ఇంటర్ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు ఏ 1 కోఆర్డినేటర్ మాట్లాడుతూ సార్వత్రిక ,దూర విద్య విధానం ద్వారా ఇంటర్మీడియట్ చదవడం కోసం అడ్మిషన్లు స్వీకరించబడునని తెలిపారు. చదువు పైన ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది మంచి అవకాశం అన్నారు. ఓపెన్ ఇంటర్ అప్లై చేయడానికి చివరి తేదీ అక్టోబర్ 31 వరకు అవకాశం ఉందన్నారు.. వివరాల కోసం శ్రీ సాయి కో ఆపరేట్ జూనియర్ కాలేజ్ 9908069789 9441906514 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## రైతాంగ ప్రజా నిరసన సదస్సును విజయవంతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో నిర్వహిస్తున్న రైతాంగ ప్రజా నిరసన సదస్సును గోపాల్పేట మండలం రైతులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సదస్సు లో పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు తిరుపతయ్య యాదవ్ ఎండి మతిన్ లు కోరారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## హింది ఉపాధ్యాయురాలికి డాక్టరేట్ పట్టా

**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రూపాదేవి ఉస్మానియా విశ్వవిద్యాలయం హింది విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. "రాజేంద్ర యాదవ్ కే కథా సాహిత్య్ మే చేతనా కే ఆయాం " అనే అంశంపై హింది ఆచార్యులు రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం రూపాదేవి రంగారెడ్డి జిల్లా శివరాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హింది స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇవ్వాలని కలెక్టర్కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేలు ఇవ్వాలని తెలంగాణ గ్రామీణ ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, సర్క్యులర్ నెంబర్ 4779 ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ విజయేంద్ర బోయి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ .కురుమూర్తి ,,జిల్లా అధ్యక్షులు అంజయ్య, చంద్రశేఖర్ గౌడ్,హుస్సేనప్ప, వెంకట్ నాయక్ ,రాజ్ కుమార్ ,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పట్టణ కార్యదర్శిగా చంద్రకాంత్ ఎన్నిక



**పాలమూరు మెజర్ న్యూస్ :** సీపీఐఎం మహబూబ్నగర్ పట్టణ కార్యదర్శి గా బీ. చంద్రకాంత్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఎం మహబూబ్నగర్ 9 వ పట్టణ మహాసభ ల్లో తొమ్మిది మంది తో కమిటి ని ఎన్నుకున్నారు.వి పద్మ,రాజ్ కుమార్, వర్ధ గాలన్న , అనురాధ, సయ్యద్ గౌస్ , విష్ణువర్ధన్, మోహన్ ను టౌన్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలనీ తీర్మానం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 4 గురికి నగదు జరిమానా



**పాలమూరు మెజర్ న్యూస్ :** మహబూబ్నగర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ లో నలుగురికి నగదు జరిమానా విధించగా జరిమానా తో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్ నగర్ టౌన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఐదుగురు పట్టుబడ్డట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి మాట్లాడుతూ “మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువవుతాయని, వాహనదారులనే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## గాయపరచిన వ్యక్తికియేడాది జైలు శిక్ష 500 రూపాయలుజరిమానా

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బత్తుల నాగశేషుని అదే గ్రామానికి చెందిన భక్తుల చిన్న బుచ్చన్న గాయపరచడంతో వనపర్తి సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి వై జానకి యనిందితుడికి ఏయేడాది జైలు శిక్ష 500 రూపాయలు జరిమానాభివృద్ధించినట్లు ఎస్సై నరేష్ కుమార్ కోర్టు కానిస్టేబుల్ రమేష్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి డిసెంబర్ 22 2021 రోజున బత్తుల నాగశేషి తన పొలానికి ట్రాక్టర్ పై వెళ్లుచుండగా చిన్న బుచ్చన్న వచ్చి ఇటు నుంచి నీ పొలం కు బాటలేదని ఆపి గొడవ పెట్టుకుని రాయితో నగేష్ ని తలపైన బలంగా కొట్టడంతో రక్త గాయాలయ్యాయి దీనిపై గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్న అప్పటి ఎస్సై నవీన్ దర్యాప్తు చేపట్టారు బత్తుల చిన్న బుచ్చలపై చార్ సీటు దాఖలు చేసి కోర్టులో హాజరు పచ్చగా సాక్షులను ప్రవేశపెట్టి వాదనలు విన్న సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి వై జానకి నిందితుడు చిన్న బుచ్చన్నకు ఏడాది జైలు శిక్ష 500 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు శిక్ష పడడానికి ఏపీపీ రాజేష్ ఎస్సై నవీన్ కోర్టు కానిస్టేబుల్ రమేష్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఏఎస్ఐ ఎం చంద్రశేఖర్ గౌడ్ లో ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలి

## - టియుసిఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ (అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నానుదేశించి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని అట్లాగే పెండింగ్ లో ఉన్న రెండు నెలల నుండి ఆరు నెలల వరకు వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ దామరగిద్ద మండలంలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 108 మంది కార్మికులు పనిచేస్తున్నారు అన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. ఒకపక్క పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు శివానంద్, మహాదేవ్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలతో కొనాలి

## - అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం- బి రాము




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవనంలో జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా అన్ని పంటలకు బోనస్ ఇస్తూ ప్రతి పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, చెన్నారెడ్డి సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బాలకృష్ణ ,నారాయణ, బాబు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు ఇవ్వాలి పిఆర్సి ప్రకటించాలి

**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు పిఆర్సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని వినతిపత్రంతో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా బాధ్యులు భీమ్ రెడ్డి, నరసింహ తపస్ నాయకులు వెంకట్ రాములు, రామాంజనేయులు, రవీందర్ రెడ్డి. అనిల్ రెడ్డి, శివకుమార్ ప్రవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, ప్రసన్న కుమారి, రేణుక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ప్రజా నిరసన సదస్సును విజయవంతం చేయాలి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో నిర్వహిస్తున్న రైతాంగ ప్రజా నిరసన సదస్సును గోపాల్పేట మండలం రైతులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సదస్సు లో పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు తిరుపతయ్య యాదవ్ ఎండి మతిన్ లు కోరారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతున్నారని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షునిగా కోయిలకొండ నారాయణరెడ్డి

**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా కోయిలకొండ నారాయణరెడ్డి (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా శివశంకర్ ( మహా టీవీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని శ్రీ లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో టియూడబ్ల్యుజే(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదుగౌడ్, ఎన్నికల కమిటీ కన్వీనర్ వెంకట్, కో కన్వీనర్ శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ ఆమోదించినట్లు రాష్ట్ర డిజిటల్ మీడియా కార్యవర్గ సభ్యుడు రఘు గణప తెలిపారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులుగా హనమంతు(హెచ్ఎం టీవీ), వెంకట్( ప్రైమ్ న్యూస్) గురు ప్రసాద్(సాక్షి), అదనపు కార్యదర్శిగా లింగప్ప (జనం సాక్షి), కార్యదర్శిగా అజీజ్ అహమద్ ఖాన్ (సియాసత్), విఠోబా (సాక్షి), అశోక్ (నమస్తే తెలంగాణ), మహమ్మద్ (తఖి), కోశాధికారిగా మధుకర్ (ప్రజాపక్షం), ప్రచార కార్యదర్శిగా సురేష్ (దిశ), హెల్త్ కన్వీనర్ గా సంజీవ్ ప్రకాష్ (మన తెలంగాణ), ఎడ్యుకేషన్ కన్వీనర్ గా రాజేష్ (సాక్షి), క్రమశిక్షణ కన్వీనర్ గా శ్రీధర్ (వన్ టీవీ), లీగల్ సెల్ కన్వీనర్ గా బాల్ రాజ్ (మన తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా శేఖర్ (సూర్య), షబ్బీర్ (ఆంధ్రజ్యోతి), నరసింహులు (వార్త), వీరేష్ (సాక్షి), మన్సూర్ అహమద్ (సియాసత్), వీరన్న( ఆంధ్రజ్యోతి), ఎల్లారెడ్డి ( వెలుగు), ప్రహల్లాద రెడ్డి(ఆంధ్రజ్యోతి), సురేష్ (అక్షరజ్యోతి) ఆంజనేయులు (ఆంధ్రజ్యోతి), రమేష్ (తెలంగాణ ఎక్స్ ప్రెస్), షఫీ (దిశ), రమేష్ గౌడ్ (దిశ)లు ఎన్నికయ్యారు.

## పెండింగ్ డీఏలు ఇవ్వాలి పిఆర్సి ప్రకటించాలి : తహసిల్దార్కు తపస్ వినతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలం పెండింగ్లో ఉన్న డీ ఏ లను వెంబడే ప్రకటించాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులని వెంటనే విడుదల చేయాలని, నూతన పిఆర్సిని వెంబడే ప్రకటించాలని కోరుతూ తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ధర్మ ఆగ్రాహా దీక్షలో భాగంగా నేడు మద్దూర్ మండల తహసిల్దార్ గారికి తపస్ కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది, ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి విజయ్ శేఖర్లు మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో మండల బాధ్యులు మల్లేష్ భీం సెన్, నర్సిములు. నాగేష్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

## బిఓబీసి మోర్చజిల్లా నాయకుడు బాల్ రాజ్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** కోనో కార్పస్ మొక్కలను గుర్తించి వెంటనే తొలగించే కార్యక్రమం చేపట్టాలని ఓబీసీ మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ఒక ప్రకటనలో కోరారు.గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో కోనో కార్పస్ మొక్కలను పెంచడం జరిగిందనీ ఈ మొక్కల వల్ల ప్రజలు శ్వాస కోస సంబంధిత వ్యాధులు, అనేక రకాల ఎలర్జీ లు భారిన పదుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భూమండలం పైన కనీసం పక్షులు వాలని చెట్టు కోనో కార్పస్ ఒక్కటేనని అన్నారు. దీని వల్ల ప్రజలకే కాకుండా వాతావరణ కాలుష్యానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందన్నారు. ఈ చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించవద్దని తెలంగాణ పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలు ఇచ్చారని అన్నారు. అయినప్పటికీ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టడం లేదన్నారు.జిల్లాలో కొనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించేదెలాచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## ప్రజలకు అందుబాటులో లేని ఎంపీఓ : ఎప్పుడు చూసిన ఖాళీ కుర్చే దర్శనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా విధు లు నిర్వహిస్తున్న సునీత ప్రజల కు అందుబాటులో ఉండడం లేదని ఎప్పుడు చూసినా ఖాళీ కుర్చే దర్శనమిస్తుందని మండల ప్రజలు మండిపడుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ అంటూ గ్రామాలకు, కార్యాలయానికి ఎంపిఓ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళ్తుందో తెలియడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు సమయపాలన పాటించకుండా తమకు ఇష్టం వచ్చినట్టు విధులకు హాజరు కావడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పంచాయతీ కార్యదర్శులకు దశ, దిశ, నిర్దేశం చేయాల్సిన అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయడంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రజలు పేర్కొంటున్నారు, ప్రజల తమ సమస్యలపై ఎంపీఓను చరవానిలో సంప్రదించిన అందుబాటులోకి రావడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో వెంకట్రాములు వివరణ అడగగా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై గత 15 రోజుల క్రితం ఎంపీఓ సునీతకు మేమో జారీ చేసినట్లు తెలిపారు, గత వారం రోజులు ఎంపీ ఓ లీవ్ లో ఉందని సోమవారం లీవ్ ఏం తీసుకోలేదని, కార్యాలయానికి రాలేదని, ఫీల్డ్ కు వెళ్లిందో లేదో తెలియదన్నారు. గతంలో పనిచేసిన ఎంపిఓ దేవేందర్ ఫీల్డ్ లో ఎక్కడికి వెళ్లినా సమాచారం ఇచ్చే వారిని, మధ్యాహ్నం వరకు తమ పనులు పూర్తిచేసుకొని కార్యాలయానికి వచ్చే వారన్నారు, కొత్తగా వచ్చిన ఎంపీఓ విధులకు సరిగ్గా రాకపోవడంపై ఇబ్బందిగా ఉందన్నారు.

## ప్రజాదరణ కరువైన ప్రజావాణి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలో గల అన్ని మండలాలలో ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి,నవాబుపేట్ మండలంలో ప్రజల నుంచి స్పందన రావట్లేదు.నిన్న సోమవారం ప్రజావాణికి 2 ఫిర్యాదులే రావడం గమనార్హం.ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించిన ఎమ్మెల్యే




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని ఎర్నాగన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, మండల విద్యాధికారి అనిల్ గౌడ్ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను ఎలా తీర్చిదిద్దాలి అనేది ఉపాధ్యాయుల మీదనే ఆధార పడి ఉంటుందని తెలియజేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించి, వారికి మెరుగైన విద్య అందేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ అవకాశాన్ని అందరు పిల్లలు, తల్లిదండ్రులు తప్ప కుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన - డిఇఓ గోవిందరాజులు

**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ఈనెల 29వ, 30వ తేదీన మంగళవారం, బుధవారం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ బీఈడీ కలిగి డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధన ఉపాధ్యాయుల 1:3 నిష్పత్తి ప్రాతిపదికన ఎంపికైన అభ్యర్థుల వివరాలను నాగర్‌కర్నూల్ జిల్లా అను వెబ్సైట్ https://deona-garkurnool.weebly.comలో ఉంచడం జరిగిందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 29వ, 30వ తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. అవినీతి నిర్మూలనకు ప్రతిజ్ఞ సమాజంలో అవినీతిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచన మేరకు అధికారులు, సిబ్బందితో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరునిగా అవినీతిని ప్రోత్సహించనని, అవినీతికి పాల్పడనని దేశాన్ని అవినీతి రహితంగా రూపుదిద్దడంలో నావంతు కృషి చేస్తానని ప్రమాణం చేయించారు కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గీత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాటమయ్య కిట్టులను గీత కార్మికులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తాటి చెట్టు ఎక్కే సమయంలో జారిపడే ప్రమాదాలను అరికట్టేందుకు ఐఐటి హైదరాబాద్ సాంకేతిక సహకారంతో ఈ కిట్టును రూపొందించినట్లు తెలిపారు, ఒక్క కిట్టు విలువ దాదాపు పదివేల రూపాయలు ఉంటుందని ప్రతి గీత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రమాదాలను అరికట్టేందుకే ఈ కిట్టును గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అనంతరం ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్లో శిక్షణ పొందిన 121 మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్టులను అందిస్తున్నట్లు తెలిపారు, ఈరోజు దాదాపు 56 మందికి కిట్లను పంపిణీ చేసినట్లు వివరించారు, శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరికి కాటమయ్య కిట్టులను అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లెల్ల రాములు, రవి గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరామ్, వెల్దండ వార్డెన్ రామకృష్ణ, గీత కార్మిక నాయకులు పరుశురాం గౌడ్, శేఖర్ గౌడ్, శ్రీరామ్, శ్రీను, జంగయ్య తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లోనే విక్రయించాలి : కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ విసి హాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సివిల్ సప్లై మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఐకెపి 30, పీఏసీఎస్ 67, మెప్మా 2, రైతులు 2 కేంద్రాలు ప్రారంభించాలన్నారు. వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభించని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ 500 బోనస్ గా చెల్లిస్తుందన్నారు. సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 20 లక్షల గన్ని బ్యాగుల సిద్ధంగా ఉన్నాయని ప్రతి కొనుగోలు కేంద్రానికి గన్ని బ్యాగులు సరఫరా చేయాలని ఆదేశించారు. గన్ని బ్యాగులపై కోడ్ నంబర్ రాయాలని తెలిపారు కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్,మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి, వైస్ చైర్మన్ హనుమంతు, మార్కెట్ అధికారులు, డైరెక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఏనుముల తిరుపతి రెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టు బడి పనిచే స్తోందని నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం మండల సమావేశ మందిరంలో కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కోస్గి మండల పరిధిలోని లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పేదల పక్షపతిగా వుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు.పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కడా అధికారి వెంకట్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి,పిఏ సీఎస్ చైర్మన్ భీంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిప్రసాద్ రెడ్డి,కౌన్సిలర్లు భానునాయక్ ,ఇద్రిస్, వెంకటేశ్వర్ రెడ్డి, తుడుం శ్రీనివాస్,తదితరులున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456